తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
16 నవంబర్ 2025
పేజీలు : 10
Follow :


## పార్టీలోనే ఉంటూ...

## హరీష్ రావు మోసం

◆ రామన్న సోషల్ మీడియా వదిలి ప్రజల్లోకి రావాలి ◆ తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత





**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 15 (జనం సాక్షి):** హరీష్ రావు పార్టీలో ఉంటూ పార్టీని మోసం చేయడం మానేయాలని... రామన్న సోషల్ మీడియా వదిలి ప్రజల్లోకి రావాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత విమర్శించారు. మెదక్లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మరోసారి హరీష్ రావు టార్గెట్గా కవిత విమర్శలు చేశారు. మెదక్ జిల్లాలో కవిత పర్యటన రెండవ రోజు శనివారం కూడా సాగింది. మెదక్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్‌కు కళ్లకు గంతలు కట్టి బీఆర్ఎస్ ను అధోగతి పాలు చేశారన్నారు. జూబ్లీ హిల్స్ ఎన్నికలు రాష్ట్రంలో ప్రతి పక్షం బలంగా లేదన్న విషయాన్ని గుర్తు చేసిందన్నారు. అన్నా కేటీఆర్ సోషల్ మీడియాలోనే ప్రజల సమస్యలు తీసుకు వస్తున్నాడని, సోషల్ మీడియాను వీడి ప్రజల్లోకి వచ్చి సమస్యల పై పోరాటం చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రతిపక్షంగా సరైన పాత్ర పోషించడం లేదన్నారు. గ్రామాల్లో అధికార పార్టీపైవ్యతిరేకత ఉన్న జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ఓటమికి ప్రతిపక్షం బలంగా లేకపోవడమే ఓటమి పాలైందన్నారు.హరీష్ రావుకు 400 ఎకరాల భూమి హరీష్ రావు పార్టీని మోసం చేయడం మానుకోవాలన్నారు. కృష్ణార్జున అనుకునేవాళ్ళు ఒకరి దెబ్బలు ఒకరుచర్చించుకున్నారన్నారు. ఒక సభ సక్సెస్ అయితే కేసీఆర్ ని మోసినట్లు ఫీల్ అవుతున్నారని, ఆయన ముందు వీరంతాబచ్చలు అని పేర్కొన్నారు. హరీష్ రావుఅవినీతిని బయటపెట్టిన సీఎం ఎందుకుచర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రెడ్డిపల్లి, చిప్పలదుర్తి, తునికి గ్రామాల మధ్య హరీష్ రావు కు 400 ఎకరాల భూమి ఉందన్నారు. ఆయన భూమి కోసమే ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చారని విమర్శించారు.ఆ ప్రాంతంలో రిసార్ట్ నిర్మాణం చేసి ప్రజలను రానివ్వడం లేదన్నారు.గంగుల కమలాకర్ కోసమే ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మార్పు చిన్న చింతకుంటలో గంగుల కమలాకర్‌కు15 ఎకరాలు, నవీన్ రావు కు 18 ఎకరాలుభూమి ఉండడం అలైన్ మెంట్ మార్చారనిరైతులు చెబుతున్నారని, నిజామా కదా నేతలే చెప్పాలన్నారు. నేతల కోసమే ట్రిపుల్ ఆర్‌ను నీటిలో వాన పాముగా రింగులు మార్చారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యేమదన్ రెడ్డికి హాస్టల్ అద్దె రూ.లక్షా 6 వేలు తీసుకుంటున్నాడని, విద్యార్థులకు కనీససౌకర్యాలు లేవన్నారు.



## సర్దార్ ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలి

ఎంపీ డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్,జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవ వేడుకల నేపథ్యంలో జిల్లాస్థాయి ఐక్యత పాదయాత్ర



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, నవంబర్ 15 (జనంసాక్షి) :** స్వాతంత్ర్య సమరయోధుడు భారత తొలి ఉప ప్రధానిగా, హెూమ్ మంత్రిగా దేశ స్వాతంత్ర్యానంతరం స్వదేశీ సంస్థాలను భారత యూనియన్‌లో విలీనం చేసిన ఉక్కు మనిషి, బర్డోలీ వీరుడు, ఇండియన్ బిస్మార్క్‌గా పేరు పొందిన వారు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ మహనీయుని ఆశయాలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని గుజరాత్ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి జిల్లా యువతకు పిలుపునిచ్చారు.శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ ఏ జయంతిని సందర్భంగా ఐక్యత మార్చ్ ఘనంగా నిర్వహించారు. కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ, మేరా యువభారత్, జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి యూనిటీ మార్చ్ పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుజరాత్ ఎంపీ డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రచురణలో చేసి ప్రారంభించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్, బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుండి అం బేద్కర్ విగ్రహం గుండా గాంధీ పార్క్ వరకు ఈ పాదయాత్ర సాగింది.జిల్లాస్థాయి పాదయాత్ర కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు జెండా ఊపి ప్రారంభించారు. మిగతా2లో

## న్యాల్‌కల్ బస్టాండ్‌లో సౌకర్యాలను సమకూర్చుతాం

**నారాయణఖేడ్ డిఎం సాయి సుబ్రహ్మణ్యం**



**న్యాల్ కల్, నవంబర్ 15, (జనం సాక్షి) :** న్యాల్ కల్ ఆర్టీసీ బస్టాండ్ లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి జిల్లా ఆర్టీసీ ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరిస్తామని నారాయణ ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ వీవీ సాయి సుబ్రమణ్యం అన్నారు. శనివారం నారాయణ ఖేడ్ డిపో సీఐ నర్సింలు, స్థానిక సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామిలతో కలిసి బస్టాండ్ ఆవరణలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. బస్టాండ్ లో మరుగుదొడ్ల నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగలడంతో.. ప్రధానంగా మహిళలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, బస్సుల రాకపోకలు సమయపాలన పాటించడం లేదని, ఒకదాని వెంట రెండు, మూడు, నాలుగు చొప్పున బస్సుల రాకపోకలు కొనసాగిస్తున్నాయని, పలువురు స్థానికులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అందుకు సానుకూలంగా స్పందించిన డిఎం.. త్వరలోనే ఆర్టీసీ జిల్లా ఇంజనీరింగ్, ఆర్ఎం కలిసి సమస్యలను పరిష్కరించేందుకు దృష్టి సాధించనున్నట్లు డిఎం తెలిపారు. బస్టాండ్‌లో మరుగుదొడ్ల పనులను పూర్తి చేసిన అనంతరం.. నీటి సౌకర్యాన్ని, అవసరమైతే సింగల్ ఫేస్ మోటార్ ను ఏర్పాటు చేయనున్నట్లు స్థానిక సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి డిఎం కు స్పష్టం చేశారు.




6లో..

## పోరాటాలతోనే అరాచకాలకు అడ్డుకట్ట

◆ సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి

◆ రాష్ట్ర శతాబ్ది ఉత్సవాల బస్సు జాతను ప్రారంభం



## రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు

ధాన్యం లారీకి ఎత్తిన తర్వాత రైతుకు సంబంధం ఉండదు

మిల్లర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు

కొనుగోలు కేంద్రాల వద్ద పూర్తిస్థాయి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి 7లో..

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**కల్వకుర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం - కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి**



**కల్వకుర్తి నవంబర్ 15(జనం సాక్షి)**
కల్వకర్తి పట్టణంలో మోడల్ డిగ్రీ కాలేజీ ఎదురుగా ఉన్న రైతు వేదిక దగ్గర మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధరతో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపో వద్దన్నారు. ప్రభుత్వం రైతులకు అనుకూలంగా కేంద్రాలలో మద్దతు ధరతో పాటు గోనెసంచులను అందుబాటులో ఉంచిందన్నారు. వీటితోపాటు సన్నాలకు రూ.500 బోనస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, మార్కెట్ డైరెక్టర్లు రమా కాంత్ రెడ్డి, మసూద్, నాయకులు సంత యాదవ్, దున్న సురేష్, దున్న భాస్కర్, మహిళా సంఘం సభ్యులు, రెహానా బేగం, జ్యోతి, సుగుణ, సుమతి, మంజు భార్గవి, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.



## భగవద్గీత కంఠస్థల పోటీలు ప్రారంభం

**మక్తల్, నవంబర్ 15 (జనంసాక్షి)**
భగవద్గీత కంఠస్థల పోటీలను మక్తల్ పట్టణంలోని సత్యసాయి దేవాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణుని, సత్యసాయి బాబా చిత్ర పటాలనికి పూజా కార్యక్రమం నిర్వహించి ఆరవ అధ్యాయం ఆత్మసంయమయోగంలోని భగవద్గీత కంఠస్థల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొలిమి రాములు ముఖ్య వక్తగా రాఘవేందర్ హజరారయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ భగవద్గీత మానవ జీవితంలో జరుగుతున్న జరగబోయే అంశాలపైన ఆసక్తికరమైన అంశాలను చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా గౌరవ అధ్యక్షులు భీమ్ రెడ్డి, ప్రకండ అధ్యక్షులు సత్య నారాయణ గౌడ్, భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రావు, బజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ భీమేష్, మూర్తి,శంకర్, నాగరాజ్, శ్రీను, శంకర్, పరశురాం, రమేష్, అశోక్, ఆనంద్, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భరోసా కేంద్రాన్ని సందర్శించిన జడ్జి భవానిచంద్ర





**సంగారెడ్డి, నవంబర్ 15 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రాన్ని డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ , సెషన్స్ జడ్జ్ భవానీచంద్ర శనివారం సందర్శించారు. భరోసా సెంటర్ పని తీరు సిబ్బంది విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భరోసాకు వచ్చిన బాధితులతో మాట్లాడి.. న్యాయపరమైన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. భరోసా సిబ్బంది పనితీరును అభినందించారు. ఈ విజిటింగ్‌లో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ (డి.ఎల్.ఎస్.ఎ) సౌజన్య, సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ రాము నాయుడు, భరోసా కో-ఆర్డినేటర్ దేవలక్ష్మీ, భరోసా సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మక్తల్ యూనిట్ టి ఎన్జీఓ ఉపాధ్యక్షుడుగా తిమ్మప్ప



**మాగనూర్ నవంబర్ 15:** మక్తల్ యూనిట్ టీఎన్జీవో ఉపాధ్యక్షుడుగా తిమ్మప్ప ఎన్నికయ్యారు. మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఉమ్మడి జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గం లోని మక్తల్ మాగనూర్ కృష్ణ యూనిట్ టీఎన్జీవో సంఘం ఉపాధ్యక్షులుగా మాగనూరు మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న తిమ్మప్ప ఎన్నికయ్యారు. ఆయన ఎన్నిక పట్ల టీఎన్జీవోలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## 15 ఏళ్ల నిరీక్షణ ఫలించిన వేళ..

**- రూ.కోటి 10 లక్షల వ్యయంతో.. 36 అడుగుల భారీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట**



**మానవపాడు,న వంబర్ 15 (జనం సాక్షి)**
ఉండవల్లి మండల పరిధిలో జోగులాంబ రైల్వే హాల్ట్ సమీపంలో సుమారు రూ. కోటి పది లక్షల రూపాయల వ్యయంతో ..36 అడుగుల అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శనివారం వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య విశేష పూజలతో ఆధ్యాత్మికత, భక్తి భావం ఉట్టిపడేలా భారీ విగ్రహ ప్రతిష్టపాన మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని పలు పూజలు చేశారు. కాగా ఉండవల్లి మండల కేంద్రానికి చెందిన ఉప్పలపాటి కోడుమూరు నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు ఈ భారీ అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉప్పలపాటి నారాయణరెడ్డి మాట్లాడుతూ...గత 15 ఏళ్ల కిందట నుంచి స్వామి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించుకున్నట్లు తెలిపారు. సరైన స్థల సేకరణ లేక ఇన్నాళ్లు కుదరలేదన్నారు. నేడు అభయాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుతో తన నిరీక్షణ ఫలించిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అంతేకాక విగ్రహం చుట్టూ సీతారాముల వారు, పంచముఖి ఆంజనేయస్వామి, నవగ్రహాలు, సుబ్రహ్మణ్యం స్వామి గ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులు భోజన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

## సర్దార్ ఆశయాలకునుగుణంగా ముందుకు సాగాలి





ఎంపీ డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు,వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు.వందే మాతరం, జైహింద్ నినాదాలతో నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రం మార్మోగింది.ఈ సందర్భంగా గుజరాత్ రాజ్యసభ సభ్యులు, దేశ స్థాయి నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు కేటాయించిన 150 యూనిటీ మార్చ్ పాదయాత్ర ముఖ్యఅతిథి డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్ విద్యార్థులు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు త్రివేణి సంగమం లాంటి కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నామని, 150 వ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలు, గిరిజన ఆదివాసీల ఆరాధ్య దైవం బిర్సా ముండా 150 జయంతి ఉత్సవాలు, వందేమాతర గీతం 150 ఏళ్ల పూర్తి చేసుకున్న రచన కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక. 536 సంస్థానాలను ఏకం చేసి అఖండ భారతావనిని నిర్మించిన మహనీయుడు అని, హైదరాబాద్ సంస్థానం విలీనంలో కూడా ఆయన పాత్ర అమూల్యం అని అన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంగా విరజిల్లుతుందని కలెక్టర్ తెలిపారు. సర్దార్ పటేల్ సేవలు దేశ ఏకతకు ఆదర్శం. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.యువత ఆయన స్ఫూర్తిని ఆచరణలో పెట్టి దేశ సేవలో ముందుండాలని కలెక్టర్ బాధావత్ సంతోష్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు మహనీయుల ఆశయాలకు అనుగుణంగా యువతరం, విద్యార్థులు ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. విద్యార్థులు యువతతో దేశ ఐక్యత సమగ్రత, భద్రతను కాపాడటానికి కృషి చేస్తానని రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా యూత్ అధికారి కోట నాయక్, జిల్లా యువజన సర్వీసుల అధికారి సీతారాం నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, డిఎంహెచ్ఓ రవి నాయక్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జ్ఞాన శేఖర్, వివిధ శాఖల అధికారులు , ఇతర ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 20 వరకు సబ్సిడీ వ్యవసాయ పరికరాలు

**చిన్నశంకరంపేట నవంబర్ 15(జనం సాక్షి)**
చిన్నశంకరంపేట మండలంలోని ఆయా అర్హత కలిగిన రైతులు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు పొందేందుకు వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఏవో లక్ష్మీ ప్రవీణ్ తెలిపారు. బ్యాటరీ స్ప్రేయర్స్, పవర్ స్ప్రేయర్స్ , రోటవేటర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ వంటి వాటికోసం దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. అర్హత గల రైతులు ఈనెల 20 వ తేదీ లోగా తమ ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, రెండు పాస్ పోర్టు ఫోటోలు దరఖాస్తు ఫారం జతచేసి వ్యవసాయ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# వృద్ధులు భావితరాలకు మార్గదర్శకులు

## అదనపు కలెక్టర్ చంద్రశేఖర్




**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 15 (జనం సాక్షి)**
వృద్ధులు భావితరాలకు దారి చూపే మార్గదర్శకులని సంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మహిళా శిశు, వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భముగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడారు. వృద్ధులు మన సమాజం అమూల్యమైన సంపదని వారి అనుభవం భవితరాలకు దారి చూపే మార్గదర్శకమన్నారు. స్థిరమైన ప్రగతికి సీనియర్ సిటిజెన్స్ యొక్క ఆలోచనా పటిమ, అనుభవం బలమైన ఆధారంగా నిలుస్తాయి అని, సమాజ అభివృద్ధి,కి తోడ్పడతాయని అన్నారు. భారతదేశంలో వృద్ధుల జనాభా శాతం నిరంతరం పెరుగుతున్నప్పటికీ, వారు ఎదుర్కొంటున్న కుటుంబ, ఆస్తి, ఆరోగ్య సంబంధిత సమస్యలు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆధునిక సమాజ మార్పులకు అనుగుణంగా కుటుంబ వ్యవస్థలు మారిపోవడం వల్ల వృద్ధులపై నిర్లక్ష్యం, ఒంటరితనం పెరుగుతున్నాయన్నారు.

వృద్ధుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకురావడం, పెన్షన్ పథకాలు, ఆస్తి హక్కుల రక్షణ, వృద్ధాశ్రమాల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. కొంతమంది ఎన్జీవోలు కూడా వృద్ధుల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం ప్రశంసనీయం అని అన్నారు.
జిల్లా సంక్షేమ అధికారి కే. లలిత కుమారి మాట్లాడుతూ... తల్లిదండ్రులను మానసికంగా లేదా శారీరకంగా వేధించే ఘటనలు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 14567కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి కౌన్సిలింగ్ ద్వారా సమస్య పరిష్కారం దిశగా శాఖ చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య అధికారి డాక్టర్ వసంత రావు , డాక్టర్, నాగ నిర్మల, ప్రోగ్రాం ఆఫీసర్ మదర్ అండ్ చైల్డ్ కేర్ డాక్టర్ శశాంక్, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇమ్యునైజేషన్ అండ్ వ్యాక్సిన్, యూత్ అండ్ స్పోర్ట్స్ వెల్ఫేర్ ఆఫీసర్ కాసిం బేగ్, డిఆర్డిఓ పెన్షన్ విభాగం షహవర్ బేగం, బాలల సంరక్షణ అధికారి రత్నం, వయోవృద్ధులు దివ్యాంగులు శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్, మహిళా సాధికారత సమన్వయకర్త పల్లవి కమ్యూనిటీ ఎద్యుకేటర్ ఉమెరా సహిష్ట, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలంటూ ఎంపీకి వినతి

– సానుకూలంగా స్పందించిన షట్కార్



**న్యాల్ కల్, నవంబర్ 15, (జనం సాక్షి) :**
దశాబ్దాల తరబడి పరిష్కారానికి నోచుకోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కార్‌కు వినతి పత్రం అందజేశారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు జనార్దన్ రెడ్డి, తదితరులు శనివారం వినతి పత్రం అందజేశారు. మండలంలోని చాల్కి జాతీయ రహదారి నుండి చీకూర్తి మీదుగా కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డును విస్తరించాలని, చీకూర్తి గ్రామంలోని సామూహిక (హిందూ, ముస్లిం, క్రిస్టియన్) స్మశాన వాటికలో ఓ బోరు బావిని ఏర్పాటు చేసి నీటి సమస్యను లేకుండా చేయాలని, గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ఉపరితల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలతో పాటు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కేంద్ర విపత్తు నిధులతో రోడ్డు విస్తరణ, ఎంపీ నిధులతో వీధి దీపాలు ఏర్పాటు, స్మశాన వాటికలో నీటి సౌకర్యం, తదితర సమస్యలను పరిష్కరించేందుకు ఎంపీ సానుకూలంగా స్పందించారని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు జనార్దన్ రెడ్డి, తదితరులు తెలిపారు.

# యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన



**మహబూబ్ నగర్ టౌన్ నవంబర్15 (జనం సాక్షి):**
మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలమూరు యూనివర్సిటీ సమావేశ మందిరంలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సబ్‌డివిజనల్ పోలీస్ అధికారి వెంకటేశ్వర్లు విద్యార్థులతో విస్తృతంగా చర్చించారు.

సీనియర్ విద్యార్థులను ఉద్దేశించి డిఎస్పి మాట్లాడుతూ ర్యాగింగ్ సరదా కాదు నేరం. మీ కెరీర్, భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే పని చేయకండి. తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టాలి అని సూచించారు. కళాశాలలో పరస్పర గౌరవం, స్నేహపూర్వక వాతావరణం నెలకొనాలని పిలుపునిచ్చారు.

ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు డిఎస్పి ర్యాగింగ్ జరుగుతున్నట్లు తెలిసినా, మీరు ఇబ్బంది పడుతున్నా వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీ, అధ్యాపకులు లేదా డయల్ 100 యాంటీ ర్యాగింగ్ అవగాహనాకు సమాచారం ఇవ్వండి. భయపడాల్సిన అవసరం లేదు అని భరోసా కల్పించారు.బాధితుల గోప్యత పూర్తిగా రక్షించబడుతు ందని, ర్యాగింగ్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని, భవిష్యత్తు అవకాశాలపై కూడా ప్రభావం ఉంటుందని, పోలీసులుకళాశాల యాజమాన్యం విద్యార్థుల రక్షణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలియజేశారు. ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, రూరల్ ఎస్సై విజయ్‌కుమార్ బృందం, అధ్యాపకులు, యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు, సురక్ష కళాబృందం షి టీమ్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# బస్సు సౌకర్యం కల్పించడం పట్ల కృతజ్ఞతలు

**- బిసి కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకు మణికంఠ**

**ఉర్కొండ నవంబర్ 15 (జనం సాక్షి)**
ఊరుకొండ మండలంలోని బొమ్మరాజు పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కొరకై ఇంతకుముందు ఆర్టీసీ ఎండిగా పనిచేస్తున్న సజ్జనర్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఆయన ఆదేశానాసారం బస్సు మంజూరు చేయడం జరిగిందనీ, కల్వకుర్తి డిపో మేనేజర్ సుభాషిని ని కలిసి రాష్ట్ర బిసి కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకు మణికంఠ గ్రామస్తుల తరుపున సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. చెరుకు మనికంట, భాస్కర్ ప్రజాపతి గోవింద్ సురేష్ లాల్ పాషా రాజు నరేష్ కుమార్లు పాల్గొన్నారు.

# ఎంజిఎన్ఆర్ఈజీఎస్ భవనం ప్రారంభం





**సంగారెడ్డి, నవంబర్ 15 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన చౌటకూర్‌లో నూతన ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ భవనాన్ని అదనపు డి ఆర్‌డిఓ బాలరాజ్ శనివారం ప్రారంభించారు. ఇంతకుముందు ఉమ్మడి పుల్కల్ మండలంలో ఉండగా చౌటకూర్ మండలం ఏర్పడడంతో నూతనంగా ఎంజిఎన్ఆర్ఈజీఎస్ (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) కార్యాలయం చౌటకూర్ రైతువేదికలో ప్రారంభించారు. అనంతరం అదనపు డిఆర్‌డిఓ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మార్కింగ్ చేశారు. అడిషనల్ డిఆర్‌డిఓ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కే.శంకర్, ఎమ్మార్వో కిష్టయ్య, ఎంపీఓ సువర్ణ, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈజె .కృష్ణ, ఏఈపిఆర్ శశి కుమార్, ఏపీవో రామ్మోహన్, టిఏలు సతీష్, రమేష్, ఈసీ మహేశ్వర్ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ భవాని , కార్యాలయ సిబ్బంది మహేశ్వర్ రెడ్డి, శైలజ, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు చౌటకూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు..... కరుణించండీ !

**- తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతుల వినతి**

**హత్నూర, నవంబర్ 15 (జనం సాక్షి)**
అకాల వర్షాలకు తడిసిపోయిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినట్లు మండలంలోని సిరిపుర గ్రామానికి చెందిన రైతులు తెలిపారు. గ్రామ సమీపంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు నిర్వాహ కులు అయిష్టత కనబరుస్తున్నారని వారన్నారు. రైతుల వద్ద తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం అధికారులకు కచ్చితమైన ఆదేశాలిచ్చినప్పటికి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అవేవి పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట సాగుకు లక్షల్లో పెట్టుబడులు పెట్టి ఆరుగాలం శ్రమించి పండించిన పంట అకాల వర్షాల ధాటికి తడిసి తీరని నష్టాన్ని మిగిల్చాయని వారన్నారు. తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయని యెడల ఆర్థిక ఇబ్బందులు తలెత్తి రైతుల కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి దాపురిస్తుందని వారన్నారు.



# అనుమతులను గడువు లోగా మంజూరు చేయాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 15(జనం సాక్షి):**జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవే త్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారాపరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతు లను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.శనివారం కలెక్టర్ చాంబర్లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావే శానికి హాజరై ఆమె మాట్లాడారు. ఎస్సీ 12, ఎస్ టి 4, పీహెచ్సీ 1 లకు పెట్టు బడి సబ్సిడీ మంజూరు కు డిఐపిసి కమిటీ లో ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎం లింగేశ్వర్ గౌడ్, ఐ.పి.ఓ.నర్సింగ్ రావు, ఎల్ .డి ఎం విజయ్ కుమార్ సీటిఓ ప్రవీణ్ కుమార్ , యం . నరేశ్ అసిస్టెంట్ హైడ్రాలాజిస్ట్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ విద్యుత్ ఎస్సీ వెంకటరమణ ఎస్అర్ఓ కృష్ణ గౌడ్ సాయి తేజ రెడ్డి ఇరిగేషన్ ఈ ఈ బ్రహ్మానంద , కృష్ణ గౌడ్,డిపిఓ సుధాకర్ రెడ్డి లేబర్ శాఖ తిలక్సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి పేదల డాక్టర్ గా పేరొందిన బాలకిష్టయ్య

**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి బ్యూరో నవంబర్15 జనంసాక్షి**

ప్రజల మనిషి పేదల డాక్టర్‌గా బాలకిష్టయ్యకు పేరుందని, సోషలిస్ట్ అభ్యుదయ భావాలు కలిగిన,అపర మేధావి,మాజీ ఎమ్మెల్యే డాక్టర్.బాలకిష్టయ్య శతజయంతి సందర్భంగా నివాళులు అర్పించి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు. డాక్టర్. బాలకిష్టయ్య శతజయంతి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తల తో కలసి జనరల్ ఆసుపత్రి నందు కాంస్య విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్.బాలకిష్టయ్య ,తన జీవితకాలం పేదల పక్షాన నిలబడి సేవలు అందించిన, మహోన్నత శక్తి అని సోషలిస్ట్ అభ్యుదయ భావాలు కలిగి కాంగ్రెస్ వ్యతిరేఖ రాజకీయాలు చేశారని అన్నారు. ఎమ్మెల్యేగా మండలానికి జూనియర్ కళాశాల,మహిళా జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి తోడ్పడ్డారని అన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో శతజయంతి ఉత్సవకమిటి సమావేశమై, ప్రజా డాక్టర్.బాలకిష్టయ్య, సాహితీ కళా పోషణ,రాజకీయ జీవితం,ప్రజాసేవ, అభివృద్ధి పరంపర నేటి సమాజానికి తెలియజేయాలని, శ్రేయోభిలాషులు, అభిమానులు ఒక కమిటీగా ఏర్పడి సంవత్సరంపాటు శతజయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతు ందని అన్నారు. కుటుంబ సభ్యులు డాక్టర్.భూపేష్, మాజీ ఐ.ఏ. యస్ దినకర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రమిలమ్మ,మాజీ సర్పంచ్ జయంతి,సంజీవ్ ముదిరాజ్, సంజయ్,జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ ,పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్,కురుమూర్తి యాదవ్ ,నందిమల్ల.అశోక్,బాల్ రామ్ సార్,వేణు రెడ్డి, స్వరాజ్యం సార్,వీరయ్య సార్,కృష్ణయ్య సార్,అమర్నాథ్,శంకర్ గౌడ్,బైరోజు.చంద్రశేఖర్,మాజీ జెడ్.పి.టి. సి రఘుపతి రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ కాగితాల.లక్ష్మీనారాయణ, బండారు. కృష్ణ,నాగన్న యాదవ్,ఉంగ్లం.తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి, ఇమ్రాన్,కె.మాణిక్యం,జాత్రు నాయక్,జోహెబ్ హుస్సేన్,చిట్యాల.రాము,మంద రాము తదితరులు పాల్గొన్నారు.



# పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా - ముదిరాజ్ ఆత్మగౌరవ ఎజెండా

**21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం**

**తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయండి**

**తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు నూకం వెంకటేష్**

**తెలంగాణ ముదిరాజ్ మహాసభ వాల్ పోస్టర్,కరపత్రం ఆవిష్కరణ**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, నవంబర్ 15 (జనంసాక్షి):**

మొట్టమొదటి సారి ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో 2014 నవంబర్ 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం అవిర్భవించిందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నూకం వెంకటేష్ అన్నారు. తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపకులు డాక్టర్ బండ ప్రకాష్ ఆదేశాల మేరకు శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో ప్రాంగణంలో జిల్లా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వాల్ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూకం వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రభుత్వంను మెప్పించి, ఒప్పించి తెలంగాణ ప్రభుత్వం మత్స్య కారుల జీవితాలలో గణనీయ మార్పులు తీసుకొనివచ్చిన సంఘం "తెలం గాణ ముదిరాజ్ మహాసభ" అని అన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహా సభ ప్రతి ముదిరాజ్ గుండెను తాకిందనడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు.గత 68 సంవత్సరాలకు భిన్నంగా 11 సంవత్సరాల ప్రయాణంలో సాధించినవి కొన్నయినా సాధించాల్సింది ఎంతో ఉందని ఆయన అన్నారు. అందుకోసం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండాను ముదిరాజుల ఎజెండాను బలంగా ముందుకు తీసుకొనిపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ప్రతి గ్రామంలో పట్టణంలో జిల్లా కేంద్రం, రాష్ట్ర కేంద్రంలో ముదిరాజ్ జెండా ఎగరవేయడం మరియు ర్యాలీలు సంబరాలతో తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలు, ప్రపంచ మత్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుం దామని అన్నారు. కోకాపేటలో ముదిరాజ్ భవనం కోసం 300 కోట్ల విలువైన 5 ఎకరాల స్థలం మరియు 5 కోట్ల రూపాయలు మండలం, జిల్లా కేంద్రాల్లో, నియోజక వర్గ స్థాయిలో ముదిరాజ్ భవనాల



కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయింపు, సిద్దిపేటలో ఏసి ఫంక్షన్ హాల్ కట్టించడం జరిగిందని తెలిపారు. ముదిరాజ్ లను బిసి–డి నుండి బిసి–ఏ కు మార్చే ప్రక్రియలో భాగంగా గత రాష్ట్ర ప్రభుత్వం బి.సి.కమీషన్ సుప్రీంకోర్టుకు సానుకూల నోటు పంపించడం జరిగిందని బి.సి. కమిషన్ ద్వారా బిసి.ఏ మార్చే కార్యక్రమాన్ని పూర్తి చేయమని,ఆదేశాలు పొందడం జరిగిందని అన్నారు.మత్స్యకారులకు 1000 కోట్ల బడ్జెట్ 75శాతం సబ్సిడితో వివిధ పథకాలకు అందించడం జరిగిందని తెలిపారు. మహిళా మత్స్య కార్మికులకు రివాల్వింగ్ ఫండ్ 7కోట్ల50లక్షలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగనమోని కిరణ్, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ లకు ఇచ్చిన అభయహస్తం హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చెప్పిన విధంగా 42శాతం విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని పెరిగే రిజర్వేషన్లలో ముదిరాజులకు మా జనాభాకు తగ్గట్లు మా మాట ఇవ్వాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. ముదిరాజ్ అభివృద్ధి కోసం మీరు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు కాని దానికి 50 కోట్లు మాత్రమే కేటాయించారని మా సంఖ్య పరంగా కూడా ఆలోచించి 1000 కోట్ల నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ మత్స్య శాఖకు 3000 కోట్ల రూపాయలు కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు మసీకారుల భరోసా కార్యక్రమం ప్రారంభించి ప్రతి సొసైటీకి ఉచిత చేప పిల్లల బదులుగా నగదు బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రవోలు మహేష్, ముదిరాజ్ మహాసభ యూత్ జిల్లా అధ్యక్షులు చందు ముదిరాజ్, మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్లు ఆవుల ఈశ్వర్, కొండారెడ్డిపల్లి వెంకటయ్య, క్యాసారపు వెంకటయ్య, బాల్ చందర్, కోడుపర్తి మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కృష్ణయ్య, జిల్లెల్ల మత్స సహకార సంఘం అధ్యక్షులు జంగయ్య, నాయకులు లక్ష్మణ్, తవిటి నరసింహ, ఎర్రమోని శివ, చెన్నకేశవులు గోపి, సాయి, గణేష్, నాగ,బాలు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలిలు అన్ని రంగాల్లో రానించాలి

**బిఆర్ఎస్ నాయకులు చింత సాయి నాథ్**

**సంగారెడ్డి టౌన్ నవంబర్ 15 (జనం సాక్షి)**

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్ పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. చింతా సాయినాథ్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా ఉన్న పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. పద్మశాలి సంఘం ఐక్యత మరింత బలోపేతం చేయాలని అన్నారు. అనంతరం పద్మశాలి సంఘ ప్రతినిధులు చింత సాయినాథ్‌ని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్ర రావు, చంద్రశేఖర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు పండరి, అధ్యక్షులు హరిహర కిషన్, ప్రధాన కార్యదర్శి అశోక్, పట్టణ అధ్యక్షులు కృష్ణ, సత్యనారాయణ, మంజుల, నాగలక్ష్మి,



నాయకులు యాదగిరి, సోమ రమేష్, పుండరీకం, సాయిప్రసాద్, శ్రీశైలం, గడ్డం శ్రీశైలం, శ్రీనివాస్, బలరాం, జనార్దన్,రాజేంద్రప్రసాద్, శ్రీధర్, లక్ష్మణ్, మాణిక్ ప్రభు, గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలోకి ట్రిపుల్ ఆర్ డబ్బులు

**- ఆర్డిఓ జయచంద్ర రెడ్డి**

**తూప్రాన్ నవంబర్ 15 (జనం సాక్షి):**

రీజినల్ రింగ్ రోడ్‌లో భూములు కోల్పోతున్న 17 8మంది రైతుల ఖాతాలోకి 13 కోట రూపాయలు జమ చేసినట్లు ఆర్డీవో జై చంద్ర రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వంతో కలిసి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీజనల్ రింగ్ రోడ్‌గా వాడుకలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే కు సంబంధించిన భూసేకరణ పనులు చివరి దశకి చేరుకొని రైతుల అకౌంట్స్ లో డబ్బులు జమ చేయడం జరుగుతుంది. 178 మంది రైతుల ఖాతా లో 13 కోట్ల రూపాయలు జమ చేశామని ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి తెలిపారు.

2022 నాటి రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ మార్కెట్ ధరల ప్రకారం 2013 నాటి భూసేకరణ చట్టం ప్రకారం నిర్ణయించిన నష్ట పరిహార ధరకు డబ్బు లు జమ అవుతున్నాయని, 1956 నాటి కేంద్ర రహదారులు చట్టం ప్రకారం భూయజమనులు ఇట్టి ధర నిర్ణయం పై ఆర్బిట్రేషన్ కోసం జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తులు అందించారని, ఇట్టి దర ఖాస్తులను త్వరలో విచారించి, కలెక్టర్ గారు పెం చే నష్ట పరిహారం రెండో విడతగా వారి ఖాతా లో డబ్బులు జమచేయడం జరుగుతుందని తెలిపారు.



# హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ అవగాహన




మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్15 (జనం సాక్షి): జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం యాక్సిస్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా హోమ్ గార్డ్స్ కోసం హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ సెక్యూరిటీ సంబంధిత అవగా హన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీడి. జానకి నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోమ్ గార్డ్స్ పోలీస్ వ్యవస్థలో కీలక భాగమని, ప్రతి ఆపదలో ముందుండి సేవలు అందిస్తు న్నారని అభినందించారు. ఇటీవల జరిగిన కొన్ని అనుకోని మరణాల సందర్భంలో హోమ్ గార్డ్స్ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇన్సూరెన్స్ ప్రతి కుటుం బానికి తప్పనిసరి భద్రతా కవచమని చెప్పారు. అకస్మాత్తుగా మరణం సంభవించినప్పుడు కుటుం బాలకు కనీస ఆర్థిక భరోసా చాలా అవసరమని, అందుకు టర్మ్ ఇన్సూరెన్స్ లేదా లైఫ్ కవర్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు కూడా పెద్ద ఖర్చుగా మారుతాయనీ, అందువల్ల మంచి హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ కుటుంబాన్ని ఆర్థిక నష్టాల నుంచి కాపాడుతుందని చెప్పారు. పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని సేవింగ్స్ ప్లాన్‌లు, విద్యా పాలసీ వంటి పథకాల్లో పెట్టుబడి పెట్టడం ఎంతో మంచిదన్నారు.యాక్సిస్ బ్యాంక్ అందిస్తున్న ప్రత్యేక ఇన్సూరెన్స్ ప్యాకేజీలు, తక్కువ ప్రీమియం, కుటుంబ కవర్, క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ లాంటి ప్రయోజనాలను అన్ని హోమ్ గార్డ్స్ తప్పకుండా ఉపయోగించుకోవాలని సూచించారు. హోమ్ గార్డ్స్ సంక్షేమం కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.



## ఆదిశిలా క్షేత్రాన్ని దర్శించుకున్న విద్యుత్ డిఇ

మల్దకల్ మల్దకల్ నవంబర్ 15 (జనంసాక్షి) మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గద్వాల జిల్లా విద్యుత్తు డిఇ తిరుపతిరావు దర్శించుకున్నారు. ఆలయంలో పూజలు చేశారు. అర్చకులు మధుసూదనాచారి తీర్థ ప్రసాదాలు,అర్చనాలు చేసి శేషవస్త్రంతో ఆయనకు బహూకరించారు. ఈ కార్యక్రమంలోచంద్రశేఖర రావు,లైన్మెన్ మురళి, కాంట్రాక్టర్ ఆరగిద్ద రాముడుతదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా జట్టుకు కోచ్ గా శ్రీధర్ రెడ్డి



శివ్వంపేట నవంబర్ 15 జనంసాక్షి : ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు పాఠశాల క్రీడా సమాఖ్య తెలంగాణ ఆధ్వర్యంలో జింఖానా గ్రౌండ్ సికింద్రాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి 14 సంవత్సరాల లోపు బాల బాలికల అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు కోచ్‌గా శ్రీధర్ రెడ్డి ఎంపికయ్యారు. ఆయన శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి.ఈ.టి గా విధులు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు కోచ్‌గా ఎంపికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను ఎంపిక చేసిన జిల్లా విద్యాధికారి విజయకు, సహకరించిన జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహణ కార్యదర్శి ఆర్. నాగరాజు, ఎంఈవో బుచ్చానాయక్, ఎస్జీఎఫ్ మండల కార్యదర్శి కిషోర్ కుమార్, చంద్రమోహన్ లకు పీడీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## ధాన్యం కేటాయింపుకు బ్యాంక్ గ్యారంటీ తప్పనిసరి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్15 (జనం సాక్షి): జిల్లాలో ఖరీఫ్ 2025-26లో పాల్గొనుటకు రైస్ మిల్లర్స్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మిల్లింగ్ కెపాసిటీలో 10 శాతం బ్యాంక్ గ్యారంటీతో పాటు అగ్రిమెంట్ తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మిల్లర్లకు సూచించారు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్‌లో రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో 92 రైస్ మిల్లుల జాబితా కు గాను 3 నెలలుగా కేవలం 42. రైస్ మిల్లర్ లు మాత్రమే నామ మాత్రం బ్యాంక్ గ్యారంటీ సమర్పించారని అధికారులు వివరించారు. మిల్లిం గ్ కెపాసిటీలో 10 శాతం బ్యాంక్ గ్యారంటీ అంద చేయాలని సమావేశాల ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. బ్యాంక్ గ్యారంటీ సమర్పించిన వారికి అందుకు ధాన్యము కేటాయింపులు జరిపినట్లు తెలిపారు. మిగత మిల్లర్స్ తప్పని సరిగా ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మిల్లింగ్ కెపాసిటీలో పది శాతం బ్యాంక్ గ్యారంటీ తప్పకుండ ఇవ్వాలని మిల్లర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశించారు బ్యాంక్ గ్యారంటీ ఇవ్వని మిల్లులకు ఎలాంటి పరిస్థితిలో ధాన్యం కేటాయింపు జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్, జిల్లా పౌర సర ఫరాల అధికారి గంప శ్రీనివాస్, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్లు, జిల్లా రైస్ మిల్లుల అధ్యక్షులు అశోక్, రైస్ మిల్లర్స్ సమావేశంలో పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్డు మరమ్మతులకు శ్రీకారం

శాంక్షన్ అయినా పనులకు నోచుకోని బ్రిడ్జి చందాలు వసూలు చేసుకుని రోడ్డు మరమ్మతులు



కొండాపూర్ నవంబర్ 15 (జనం సాక్షి) సంగారెడ్డి జిల్లాలోని కొండాపూర్ మండల పరిధిలోని గంగారం గ్రామ శివారులో గల జంగం వారి ఒడిక( బ్రిడ్జి) సాంక్షన్ అయినప్పటికీ నిర్మాణ పనులకు నోచుకోలేదు కొన్ని సంవత్సరాలుగా గుంతలు, ఘాతుకులు ఏర్పడి ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది.అధికారులు, ప్రజాప్రతినిధులు రేపు మాపు అంటూ కాలం వెళ్లదీయడంతో గుంతలు పెద్దవి కావడంతో ప్రమాదాల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఇది అధికారుల లోపమా! ప్రజాప్రతినిధుల ప్రేమ అని ప్రశ్నార్థకంగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. వర్షాకాలం ఎక్కువగా కురవడంతో రోడ్డు కోతకు గురై బ్రిడ్జి మరింత ప్రమాదకరంగామారి వాహనదారులకు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. ఆ గ్రామానికి చెందిన యువకులు చిన్న పెద్ద తేడా లేకుండా తాత్కాలికంగా అటువైపుగా ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బంది కాకుండా స్వచ్ఛందంగా డబ్బులు చందాలుగా వసులు చేసుకోని ఆ బ్రిడ్జిపై మట్టిని పోయించారు. యువకులు గ్రామానికి ఆదర్శంగా నిలిచారు.

## వృద్ధులను గౌరవించటంలో మనందరి బాధ్యత

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




మహబూబ్ నగర్ టౌన్ నవంబర్15 (జనం సాక్షి): అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక స్టేడియం గ్రౌండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు వృద్ధుల పట్ల వ్యవహరిం చాల్సిన తీరుపై నిర్వహించిన 'అవగాహన ర్యాలీ' ని కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించి ప్రసంగించారు. వృద్ధుల పట్ల గౌరవంగా, దయతో వ్యవహరించాలని, వారి అవసరాలను అర్థం చేసుకోవాలని, వారి మానసిక స్థితిని గ్రహించి మసలుకోవాలన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద వృద్ధుల పట్ల వ్యవహరించాల్సిన ప్రవర్తనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఇందిర, జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం, అదనపు ఎస్పీ రత్నం,జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్, డిఎంహెచ్ఓ కృష్ణ, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, రాజసింహుడు, కోటిరెడ్డి, నాగేంద్రస్వామి, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## పరేడ్ టీమ్ స్పిరిట్‌ను పెంపొందిస్తుంది

ఎస్పీ ఎస్. మహేందర్ సమీక్ష



మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 15 (జనం సాక్షి): పరేడ్ టీం స్పిరిట్‌ను పెంపొందిస్తుందని జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ అన్నారు. మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి శనివారం పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ హాజరై సమీక్ష నిర్వహించారు. అదనపు ఎస్పీ సిబ్బంది క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, యూనిఫాం డ్రెస్ కోడ్, మరియు విధుల పట్ల చూపుతున్న చురుకుదనాన్ని సమీక్షించారు. అదనపు ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ పరేడ్ సిబ్బంది ఫిట్‌నెస్, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ పెంపొందించడంలో ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ సిబ్బంది పౌరులతో మర్యాద మరియు వినయంతో వ్యవహరించి ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలి అని సూచించారు. నేర నివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ పరేడ్ లో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, ఏఆర్ డి ఎస్పీ రంగా నాయక్, రాజా శేఖర్ రెడ్డి , సీఐఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి , ఆర్ఐ శైలందర్ , ఎస్సై లు సిబ్బంది పాల్గొన్నారు.



## నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళు

**- ఎంపీడీఓ విజయలక్ష్మి**

**కృష్ణ నవంబర్ 15 (జనం సాక్షి):** నిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు కృష్ణ ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు.శనివారం గుడెబల్లూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రఘు స్వామి ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన చేశారు. ఇళ్లు దరఖాస్తులు పరిశీలించారు. ఎంపిక అయిన లబ్ధిదారు లకు ఎంపీడీఓ కార్యాలయంలో ఐనాపూర్ 9 , హిందుపూర్ 2, గుడేబల్లూర్ 1, ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు ఐనాపూర్ ప్రభాకర్ రెడ్డి, ఎన్ శ్రీనివాసు నాగరాజు గౌడ, ఏపీవో గౌస్ ఫిల్డ్ అసిస్టెంట్ సుదర్శన్, రియాజ్, లక్ష్మణ్, లబ్ధిదారులు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



**కృష్ణ, నవంబర్ 15 (జనం సాక్షి)**
మండలం పరిధిలోని పశు సంరక్షణ చర్యలు బలోపేతం చేయడానికి పశు వర్ధసంవర్ధక వైద్యాధికారి రమణ సిద్ధార్థ మండలం పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న పశువులకు వెటర్నరీ అసిస్టెంట్ లింగప్ప, గోపాల మిత్రులు రామకృష్ణ హనుమంతరావు, అక్టోబర్ 15 నుంచి నవంబర్ 14 వరకు, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఈ బృందాల ద్వారా బర్రెలకు 1840, ఎద్దులకు 2295, మొత్తం 4100 పశువులకు ఉచిత గాలిగుంటు టీకాలు వేశారని తెలిపారు. అనంతరం రికార్డులను జిల్లా పశువైద్యాధికారి ఈశ్వర్ రెడ్డికి పంపించామని శనివారం పశు వైద్య అసిస్టెంట్ లింగప్ప తెలిపారు.

## పురువుల మందు తాగి వివాహిత మృతి

**ఉర్కొండ నవంబర్ 15, (జనం సాక్షి) :** కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నాగర్కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని తిమ్మనపల్లి గ్రామంలో జిడ్డు అనిత (28) భర్త కృష్ణయ్య అనే వివాహితకు ఒక కూతురు ,కుమారుడు ఉన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి జిడ్డు అనిత తీవ్ర కడుపునొప్పితో బాధపడుతుందని నొప్పి భరించక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని ఆస్పత్రికి తీసుకెళ్లే లోపే చనిపోయిందని,ఆమె మరణం పట్ల మాకు ఎవరిపైన అనుమానాలు లేవని ఎస్ఐ కృష్ణదేవకు ఇచ్చిన ఫిర్యాదులో తల్లిదండ్రులు పేర్కొన్నారు.

## అక్షరాస్యతపై మహిళలకు శిక్షణ

**హత్నూర, నవంబర్ 15 (జనం సాక్షి)**
మండల కేంద్రమైన హత్నూర లోని ఇందిరా క్రాంతి భవనంలో శనివారం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్),న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం (ఉల్లాస్) ఆధ్వర్యంలో శనివారం మహిళలకు అక్షరాస్యత నేర్పించుటకు వివోఎ, వివోవోబిలకు సిఆర్పీల చేత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా నైపుణ్యాలను నేర్పించడం ఎలాగో శిక్షణనిచ్చారు. మహిళలను అక్షరాస్యులుగా తీర్చి దిద్దడానికి టాస్ కృషి చేస్తుందని ఏపిఎం రాజశేఖర్ అన్నారు. కార్యక్రమంలో ఎపిఎం వెంకట్, ఎడ్యుకేషన్ అధికారి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయిలో బహుమతి గద్వాల్ జిల్లాకు గర్వకారణం

**అభినందించిన రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు**

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 15 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన పల్లెటూరి కుర్రాళ్ళు రూపొందించిన షార్ట్ ఫిల్మ్, పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా 21 అక్టోబర్ 2025న నిర్వహించిన రాష్ట్రస్థాయి షార్ట్ ఫిలిం పోటీలో రెండవ బహుమతిని సాధించింది. హెల్మెట్ లేకుండా త్రిబుల్ రైడింగ్ చేస్తూ వెళ్లే యువకుల నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాన్ని చూపిస్తూ రెకమండేషన్లు కాదు రోడ్డు భద్రతా నియమాలే మీ ప్రాణాలను కాపాడతాయి అనే సందేశాన్ని అందించిన ఈ లఘు చిత్రం రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు పొందింది.
ఈ 14 నవంబర్ 2025 హైదరాబాద్ ఎల్బీనగర్ స్టేడియంలో జరిగిన అవార్డు కార్యక్రమంలో తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా





పల్లెటూరి కుర్రాళ్లు బహుమతిని అందుకున్నారు. ఈ విషయమై జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావు ఈ విజయంలో ప్రధాన పాత్ర పోషించిన టీమ్ సభ్యులు ఖదీర్,దేవేందర్, హరిప్రసాద్,రాజు, పరశురాంలను అభినందించారు. ఈ విజయంతో జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో మరోసారి తన ప్రతిష్టను నిలబెట్టుకుంది.



## జోగులాంబ గద్వాల జిల్లాలో వయోవృద్ధుల వారోత్సవాలు

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 15 (జనం సాక్షి)**
మహిళా, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గద్వాల రిటైర్డ్ ఎంప్లాయీస్ కార్యాలయం ప్రాంగణంలో వృద్ధుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీని యర్ పౌరులకు ఉత్సాహాన్నిస్తూ క్యారమ్స్, చెస్, పాటల పోటీలు నిర్వహించగా,వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. వయోవృద్ధుల సంక్షేమానికి అంద రూ కలిసి పని చేయాలనే సందేశంతో పాటు, సీని యర్ సిటిజన్ల ఆరోగ్యం,శ్రేయస్సు,సామాజిక భాగ స్వామ్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ర్యాలీ కూడా నిర్వహించినట్లు జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం.లక్ష్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చక్రధర్, సభ్యులు బాలకృష్ణ రావు, బాలస్వామి తదితరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# పోరాటాలతోనే అరాచకాలకు అడ్డుకట్ట

**గద్వాల రూరల్ నవంబర్ 15 జనంసాక్షి**
పోరాటాలతోనే పాలకుల లరాచకాలకు అడ్డుకట వేయవచ్చని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంటరెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నందు సిపిఐ 100 సంవత్సరాల పురస్కరించుకొన్న సందర్భంగా బహిరంగ సభను సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి రాష్ట్ర శతాబ్ది ఉత్సవాల బస్సు జాతను జెండా ఊపి ప్రారంభించారు. ఈ వేడుకల్లో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహాలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్వాల పోరాటాల నడిగడ్డ అని విరయోధులను కన్నా గడ్డయని అందుకు ఇక్కడ నుండి సిపిఐ 100 సంవత్సరాల సందర్భంగా గద్వాల నుండి కొత్త గూడెం వరకు పల్లెబాట విన్నపం రాష్ట్ర బస్సు జాత ను నిర్వహించామని అన్నారు. కమ్యూనిస్టు పార్టీల పోరాటంతోనే రాష్ట్రములో, కేంద్రంలో పాలకుల అరాచకాన్ని తిప్పికొట్టడం సాధ్యం అన్నారు. సిపిఐ ఏర్పడిన వందేళ్ళలో ఈ దేశంలో ఉండే సామాన్యు లు పేద ప్రజలు, కార్మికులు ,రైతులు, ఎదుర్కొం టున్న అనేక సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన ఘనత సిపిఐ పార్టీది అన్నారు. దేశం సమైక్యంగా ఉండకుండా మతం పేరుతోటి వర్గాలుగా విభజించి మెజార్టీ వర్గం ఓట్లతోటి చిరకాలంగా అధికారంలో ఉండాలని అందుకే మత విద్వేషాలని పెంచి పోషిస్తుందన్నారు. పేద ప్రజలను వెట్టి చాకిరి నుంచి విముక్తి చేయాలని అనేక పోరాటాలు నిర్వహించి, విజయాలు సాధించడం జరిగిందనీ గుర్తుచేసారు. వందేళ్ళ సిపిఐ ఉత్సవాలలో భాగంగా డిసెంబర్ 26వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో ఐదు లక్షల మంది తో భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు ప్రపంచ దేశాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి కమ్యూనిస్టు మేధావులు హాజరవుతారని, కావున అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి,ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నేతలు నాగార్ దొడ్డి వెంకట్రాములు,ఎస్పి.అచ్చన్న గౌడ్,మధుసూదన్ బాబు,ప్రభాకర్,సుభాన్,కుర్వ పల్లయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న,సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దినోత్సవం : పిటియం-వైఎసి



**కృష్ణ, నవంబర్ 15 (జనం సాక్షి):** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాలలో బాలల దినోత్సవం-పేరెంట్ టీచర్స్ మీటింగ్-యంగ్ ఆరేటర్స్ క్లబ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో పండిత్ జవహర్ లాల్ నెహ్రూ గారి చిత్ర పటానికి పూలతో వేసి వారి గురించి వివరిం చనైనది తదనంతరం విద్యార్థుల పాటలు, ఉపన్యాసాలు,నాటికలు, విద్యా సంబంధిత అంశాలలో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి. అనంతరం నవంబర్-14 బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్విజ్, స్పెల్ బి,రీడింగ్, ఏక్కాలు,పాటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా అథితులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు సమాజంలో ఉన్నతమైన స్థానాల్లో రాణిస్తున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులంతా చక్కగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యుటిఎస్ నారాయణ పేట జిల్లా అధ్యక్షు లు వై జనార్ధన్ రెడ్డి, గ్రామ ప్రజలు దండు రాఘవేంద్ర, వాకిటి భీమశంకర్, కాద్రు తమ్మప్ప,గడుగు వెంకటేష్,శ్రీనివాస్ గౌడ్, తంగడి నరసింహ,హన్మన్న,వై కృష్ణయ్య, కుర్వ బాల్ రాజ్,తిమ్మప్ప, మారేప్ప, రామప్ప,మాళప్ప,తిమ్మప్ప,గోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధానోపాధ్యాయులు దండు శేఖర్,ఉపాధ్యాయులు భారతి, రవి కుమార్, ఆస్మా నిషాత్,జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్లు శిరీష, శ్రావణి, సర్వీస్ పర్సన్స్ సోఫీ, శివమ్మ, ఆయా అంజమ్మ మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ,నర్సమ్మ, సురేఖ, హఫీజా తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల పాలిట కోరినంతనే కొంగు బంగారం..!

- 1365 సంవత్సరాల చరిత్ర గల ఆలయం
- 14 నుంచి 18 వరకు జాతర ఉత్సవాలు
- రథోత్సవానికి హాజరుకానున్న ప్రముఖులు
- పాండురంగడిని దర్శించుకోనున్న కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు









**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 15 (జనం సాక్షి):**
ఆర్తితో, ఆవేదనతో పిలిస్తే పలికే ప్రత్యేక్ష దైవంగా భక్తుల మొర ఆలకించే కరుణమూర్తిగా సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని కంకోల్ గ్రామంలో వెలసిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ జీవనన్మూక్త పాండురంగాడి ఆలయంలోని స్వామి భక్తుల మొర ఆలకించే కోరినంతనే కొంగు బంగారం చేస్తూ మొక్కులు తీర్చుతున్నాడు.. ప్రతి సంవత్సరం కార్తీక బహుళ దశమి నుంచి చతుర్దశి వరకు జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వ హిస్తారు. ఉత్సవాల కోసం ఆలయాన్ని సర్వంగా సుందరంగా విద్యుత్ దీపాలంకరణతో చూడ ముచ్చటగా ఆలంకరించారు. రాజకీయంగా అందోల్ నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేసే అన్ని రాజకీయ పార్టీలు తమ నామినేషన్లు వేసే ముందు అంతారంలోని జీవన్ మూక్త విఠ లేశ్వరునికి పూజలు నిర్వహించి అక్కడి పీఠాధిపతి జ్ఞానేశ్వర్ బాల్ రాజ్ మహారాజ్ ఆశీస్సులు తీసుకోవడం ఆనవాయితీగా మారింది. మునిపల్లి మండలంలోని కంకోల్ గ్రామం నుంచి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న అంతారం గ్రామంలో వేలసిన శ్రీ జీవన్ముక్త విఠలేశ్వర పుణ్యక్షేత్రం నిత్యం దూప, దీప, నైవేద్యాలతో నిత్య కళ్యాణం పచ్చతోరణంలా విరాజిల్లుతుంది. దేవాలయానికి వచ్చే భక్తుల పాలిట కొంగుబంగార మైన నీరాజ నాలు అందుకుంటున్న పుణ్యక్షేత్రమిది. గత 365 సంవత్సరాల క్రితం నిర్మించినట్లు చరిత్ర చెప్తుంది. ప్రతియేటా ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రంలోని వారే కాకుండా పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక నుంచి భక్తులు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులవుతుంటారు.

**చంద్రబాగా గుండం ప్రత్యేకత**
ఆలయ ప్రాంగణంలోని ఎడమ పక్కన ఉన్నా గుండంలో స్నానమాచరిస్తే చర్మవ్యాధులు నయమవుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆరాధనోత్సవాలకు మహారాష్ట్రలోని బాల్కి జిల్లానుంచి నేతి వచ్చేదని చరిత్రలో రాసి ఉంది. ఒక యేడాది వార్షికోత్సవ సమయానికి నెయ్యి సమ యానికి రాకపోవడంతో అక్కడి పురోహితుడి ఆజ్ఞామేరకు ఆలయ ఆవరణలోని చంద్రబాగం గుండం నుంచి నీళ్లు తీసుకవచ్చి యజ్ఞం జరిపించినట్లు పూర్వీకులు చెప్తున్నారు. నాటినుంచి పాండురంగడుని దర్శించుకునే ముందు ప్రత్యేకంగా చంద్రబాగా గుండంలో స్నానమాచరించి మొక్కులు చెల్లించుకుంటారు. దీంతో భగవంతుడి తమ కోరికలను నెరవేర్చుతాడని భక్తుల ప్రగాడ నమ్మకం.

**జాతీయ రహదారికి 5 కిలోమీటర్ల దూరం**
జీవన ముక్త పాండురంగ మహారాజ్ ఆలయం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం అంతారంలో ఉన్నది. ముంబై జాతీయ రహ దారి కంకోల్ గ్రామం నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలో అంతారం గ్రామం ఉన్నది గ్రామానికి వెళ్లేం దుకు ఆటోలు, ఆర్టీసీ బస్సులతో మెరుగైన రవాణా సౌకర్యం ఉన్నది. అందోల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేవారు ముందుగా ఈ ఆలయం వద్దకు జీవన ముక్త పాండురంగ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

**ఉత్సవాల కార్యక్రమాలు**
ఈనెల 24 నుంచి ప్రారంభంమైన జీవన్మూక్త పాండురంగడి ఉత్సవాలు 18 వరకు కొనసాగుతాయి. 14న శుక్రవారం మధ్యాహ్నం శిఖరస్థాపన. 15న మహాపూజ, పుష్పార్చన, భజన కీర్తనలు ఉంటాయి. 16న ప్రత్యేక పూజలు, అన్నదానం 17న గోపాల కాలువ, 18న రాత్రి రథోత్సవ ఊరేగింపు, హరికథ కాలక్షేపం తదితర కార్యక్రమాలు ఉంటాయని సాంస్థానం పీఠాధిపతి బాల్ రాజ్ మహారాజ్ పేర్కొన్నారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు

- ధాన్యం లారీకి ఎత్తిన తర్వాత రైతుకు సంబంధం ఉండదు - మిల్లర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు
- కొనుగోలు కేంద్రాల వద్ద పూర్తిస్థాయి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో నవంబర్ 15 జనంసాక్షి**
వరి ధాన్యం,కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి రైతుల ధాన్యాన్ని లారీల లోకి ఎత్తిన తర్వాత రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని ఏం సమస్యలున్నా కొనుగోలు కేంద్రంలోనే పరిష్కరించి ధాన్యాన్ని తీసుకోవాలని మిల్లర్లతో రైతులకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని ఆయన అన్నారు. మిల్లర్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళు కొనసాగించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ సర్పంచ్ సిద్దయ్య, ఎంపీడీవో తాసిల్దార్ ఏపిఎం,మహిళా సంఘం అధ్యక్ష కార్యద ర్శులు నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**యువత స్వయం ఉపాధి భవిష్యత్ మార్గాలకు పునాది ఎమ్మెల్యే మేఘారెడ్డి**
ఉన్నత విద్యను అభ్యసించిన యువత ఉద్యోగ అన్వేషణతో పాటు స్వయం ఉపాధిపై దృష్టి సారిస్తే భవిష్యత్ బాగుంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో దిండు ధర్మేందర్, శ్రీరాములు అనే యువకులు ఏర్పాటు చేసుకున్న పేపర్ ప్లేట్ తయారీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకుని ఉద్యోగాల అన్వేషణ చేస్తూనే ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్న యువకులు ఇద్దరినీ ఎమ్మెల్యే అభినందించారు. చేస్తున్న వృత్తిని దైవంగా భావిస్తే ఆర్థిక పురోభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్,మాజీ జెడ్పీటీసీ వెంకటస్వామి, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి,బాల చంద్రయ్య, వెంకటస్వామి, నాయకులు,



కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బాలకృష్ణయ్య జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే**
నిస్వార్థ ప్రజా డాక్టర్ స్వర్గీయ డాక్టర్ బాలకృష్ణయ్య 100 సంవత్సరాల జయంతి ఉత్సవాల సందర్భంగా కమాన్ చౌరస్తాలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి, డాక్టర్ బాలకృష్ణయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రజా డాక్టర్, మాజీ ఎమ్మెల్యే బాలకృష్ణయ్య ఒక డాక్టర్‌గా వనపర్తి పట్టణ ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు వెనుకబడిన కులాలకు వైద్య అందించారు. ఆయన ప్రజా డాక్టర్ గా మంచి పేరు తెచ్చుకోవడం జరిగిందని, ఎమ్మె ల్యేగా ఉన్నప్పుడు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపటారు. వనపర్తి పట్టణ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



## సంరక్షణకు జాగ్రత్తలు వివరించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**పాపన్నపేట, నవంబర్ 15 (జనంసాక్షి) :** పశువుల సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను పాడి రైతులకు వివరించి తగు వైద్య సేవలు అందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం ఎల్లాపూర్ ప్రభుత్వ పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సేవల తీరు,రికార్డులను పరిశీలించారు. పశు వైద్యశాలకు సిబ్బంది క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని,పరిసరాలు శుభ్రంగా ఉండాలన్నారు. ఈసందర్భంగా జూనియర్ వెటర్నరీ అధికారి శివాజీ,సిబ్బంది సుధాకర్ ఉన్నారు.

## నిరంతర సాధనతోనే ఉత్తమ ఫలితాలు

- జిల్లా ఉపాధి కల్పన అధికారిని ప్రియాంక



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 15 (జనం సాక్షి)**

విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని, నిరంతరం సాధన చేస్తేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని జిల్లా ఉపాధి కల్పన అధికారిని ప్రియాంక అన్నారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశాల మేరకు శనివారం గద్వాలలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల పదో తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న లక్ష్యాలు నెరవేర్చుకునేందుకు ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా నిరుత్సాహపడకుండా ధైర్యంగా ముందు కెళ్ళినప్పుడే విజయం లభిస్తుందన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్న త స్థానాలకు చేరుకొని సమాజంలో తమకం టూ ప్రత్యేక గుర్తింపును పొందాలని సూచించారు. అనం తరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీ లిం చారు. స్టోర్ రూమ్,వంటగదిని తనిఖీ చేసి మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని పాఠశాల సిబ్బందికి తెలియజేశారు.

## నెరవేరిన సొంతింటి కల

- మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి

**నారాయణపేట నవంబర్ 15(జనం సాక్షి) :** కాంగ్రెస్ పర్భుత్వం ఇచ్చిన మాట ప్రకారం పేదలకు సొంతింటి కల నెరవేరుతు ందని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు నారాయణ పేట మండలం అప్పక్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి నారాయణ పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం శివారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతు ఇళ్లు లేని ప్రతి పేదకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుం దని తెలిపారు. నేడు ఇంటిని ప్రారంభించిన ఈ కుటుంబం ఆనందంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిందని అన్నారు. ఎంపీడీఓ సుదర్శన్, హౌసింగ్ ఏఈ శ్వేత, ఎ ఎం సు వైస్ చైర్మన్ హన్మంతు,ఆర్టీఏ మెంబెర్ పోషల్ రాజేష్, డైరెక్టర్ బోయ శరణప్ప, మండల నాయకులు గౌస్, రాజీ రెడ్డి, గ్రామ నాయకులు కన్కి రెడ్డి, అశోక్ రెడ్డి, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు





- నేడు మడేలయ్య స్వామి కళ్యాణం

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 15 :** రజకుల కుల ఆరాధ్య దైవమైన శ్రీ మడేలయ్య స్వామి కళ్యాణం నేపథ్యంలో చేర్యాల పట్టణంలో శనివారం రజకులు స్వామివారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రతి గడప నుండి మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్లు శివసత్తుల పూనకాల మధ్య పురవీధుల గుండా గ్రామ శివారులోని ఆలయానికి చేరుకొని మడేలయ్య స్వామికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు ఆదివారం స్వామి వారి కల్యాణం సందర్భంగా రజక సంఘం పెద్ద మనుషులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని స్వామివారిని వేడుకున్నారు. మడలే య్య స్వామి వారి ఆలయాన్ని విద్యుత్ బల్బులతో, రంగురంగుల పూలతో అందంగా అలంకరిం చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా త్రాగునీరు,చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో రజక సంఘం సభ్యులమంతా మరింత ఐక్యతతో ఉండి మడలేయ్య స్వామి పండుగను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని చెప్పారు.



## విద్యార్థికి సన్మానం

**మల్దకల్ నవంబర్ 15 (జనంసాక్షి)**

టి షార్ట్,తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలలో అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి కె. కేశవర్ధన్, రాష్ట్ర స్థాయిలో ఉపన్యాస పోటీలలో ప్రథమ స్థానం సాధించారు.రాష్ట్ర స్థాయిలో వినిపిం చేలా చేసి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధి ంచిన విద్యార్థి కేశవర్ధన్‌ను, వెంకటేష్ శనివారం సన్మానించారు. విద్యార్థులకు రాబోయే టెన్త్ పరీక్షలో మంచి మార్కులతో అందరు పాస్ కావాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు నరేష్, ఉపాధ్యాయులు బృందం అభినందించారు.

## రక్తదానం చేసిన యువకుడు



**రాజోలి, నవంబర్ 15 (జనంసాక్షి) :** ఆపదలో ఉన్నారు.. ఆదుకోండి అంటే పరుగెత్తుకొస్తాడు. చికిత్సకు చేయూత ఇస్తాడు. అడిగిందే తడవుగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలుస్తున్నాడు. సమాజ సేవలోనూ పాలుపంచుకుంటున్నాడు. రక్తం అందుబాటులో లేక చాలామంది విలువైన ప్రాణాల్ని కోల్పోతున్నారని గుర్తించిన యువకుడు రక్తదానం చేసి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నాడు సుధీర్ అనే యువకుడు. వడ్డేపల్లి మండలంలోని తనగల గ్రామానికి చెందిన మేషేక్ కుమారుడు జస్వంత్ (11)కు ప్లేట్‌లెట్స్ పడిపోవడంతో కర్నూల్ పట్టణంలోని సహస్ర ఆస్పత్రిలో డెంగ్యూ జ్వరంతో గత కొన్నిరోజులుగా చికిత్స పొందుతున్నాడు. అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో అదే గ్రామానికి చెందిన సుధీర్ కర్నూలు పట్టణంలో ఓ ప్రవేట్ సంస్థలో జాబ్ చేస్తున్నాడు. ఈ క్రమంలో బాలుడి కుటుంబ సభ్యులు సుధీర్ కు సమాచారం ఇవ్వడంతో ఆసుపత్రికి చేరుకొని సకాలంలో రక్తాన్ని ఇచ్చాడు. ఎదుటివారికి సాయ పడటాన్ని అదృష్టంగా భావిస్తున్నాని చెప్పాడు సుధీర్. రక్తదానం చేసిన యువకుడిని ఆసుపత్రి సిబ్బంది, తన స్నేహితులు అభినందించారు. యువకులు చైతన్యంతో రక్తదానం చేయడానికి ముందుకు రావాలని సుధీర్ పిలుపునిచ్చాడు.

## కేసుల పరిష్కారానికి రాజి మార్గమే రాజా మార్గం

- ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ

**ఊర్కొండ నవంబర్ 15 (జనం సాక్షి)**

న్యాయస్థానాలలో వ్యక్తుల మధ్య పెంపొందించడానికి, కేసుల పరిష్కారానికి రాజి మార్గమే రాజా మార్గం అని ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణదేవ మాట్లాడుతూ మండల పరిధిలోని పలు గ్రామాల లోక్ అదాలత్ లో 6 బిఎన్ఎస్ క్రైమ్ కేసులు ,10 పెట్టీ కేసులు ,11 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను ఊర్కొండ పిఎస్ నుండి న్యాయమూర్తి కల్వకుర్తి కావ్య ముందు లోక్ అదాలత్ లో రాజీ కుదర్చడం జరిగిందని ఎస్సై కృష్ణదేవ తెలిపారు.

## రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే

- వెపూర్ రాములు



**నారాయణపేట నవంబర్ 15(జనం సాక్షి):**

రాష్ట్రంలో జరిగిన ఒక్క ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ గెలిచిన అంత మాత్రాన కార్యకర్తలు ఎలాంటి నిరుత్సాహానికి గురి కావద్దని రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జూబ్లీ హిల్స్ లో అధికార కాంగ్రెస్ అధికార ఉత్వినియోగం,డబ్బులు పంచి ఎన్నికల్లో గెలిచిందని అన్నారు. వాస్తవానికి ఈ ఉప ఎన్నికలో నైతికంగా గెలిచింది బిఆర్ఎస్ అన్నారు. ఒక్క హామీని అమలు చేయకుండా అధికార దుర్వినియోగం చేసి మంత్రులు, ఎమ్మెల్యేలు మకాం వేసి ప్రజలను భ్యాబ్రాంట్లకు గురి చేసి ప్రలో బాపెట్టి దౌర్జన్యంగా గెలిచారని అన్నారు. ఒక్క సీటు కోల్పోయిన ఏమి ఫరాక్ పడదని అన్నా రు. ప్రజలను మోసం చేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధారణ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## డయల్ యువర్ ఎస్పీకి స్పందించిన ఎస్పి తీలేర్

- మరికల్ ప్రధాన రోడ్డుపై ఉన్న బారికేడ్లకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు

**నారాయణపేట నవంబర్ 15(జనం సాక్షి):**

డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో శనివారం స్పందించిన ఎస్పి డాక్టర్ వినియో మరికల్ టైలర్ రహదారిపై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాట్లు చేయించారు. తీలేరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి జిల్లా ఎస్పి కి ఫోన్ ద్వారా తీలేరు నుంచి మరికల్ ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన బారికేడ్లకు రేడియం స్టిక్కర్లు, లేకపోవడంతో, ముఖ్యంగా రాత్రివేళల్లో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. డయల్ యువర్ ఎస్పీ ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదును గౌరవించి తక్షణమే స్పందిస్తామని ఎస్పీ తెలిపారు.



# లిక్కర్ దందాతోనే బిఆర్ఎస్ పార్టీకి చెడ్డపేరు

**- పార్టీ కోసం కష్టపడుతున్న హరీషన్నను విమర్శించేది నువ్వా**

**- కవితకు బిఆర్ఎస్ నాయకుల స్ట్రాంగ్ వార్నింగ్**




**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 15 (జనం సాక్షి):** నీ లిక్కర్ దందాతోనే బి ఆర్ ఎస్ పార్టీకి చెడ్డ పేరు వచ్చిందని... తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత మెదక్ లో నిస్సిగ్గుగా..సమాజం తలదించుకునే విధంగా మాట్లాడారనీ, యావత్ తెలంగాణ సమాజం తీవ్రంగా ఖండిస్తుందని మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులను తీవ్రస్థాయిలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించినందుకుగాను మెదక్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్,మాజీ కౌన్సిలర్ లతో, పార్టీ శ్రేణులతో కలిసి శనివారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిండ్ల ఆంజనేయులు , నాయకులు, న్యాయవాది జీవన్ రావు లు మాట్లాడుతూ... కవిత తిన్నింటి వాసాలు లెక్కించే విధంగా, కన్నా తల్లి లాంటి పార్టీని, పార్టీ అధినేత కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావును విమర్శిస్తూ మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు. మీతో ఎవరున్నారు.. ఎవరు మాట్లాడిస్తున్నారు.. అనేది స్పష్టంగా అర్థమవుతుంది అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నిక విషయమై మీరు మాట్లాడిన విధానం మీ ట్వీట్లు అవమానకర రీతిలో ఉన్నాయనీ ఎమ్మెల్సీ కవితపై ధ్వజమెత్తారు. పార్టీ పేరు మీద పార్లమెంట్ సభ్యురాలు అయ్యారనీ, మరోసారి అవకాశం ఇస్తే మీ అవినీతి వల్ల నగల దుకాణంలో బ్లాక్ మెయిల్ చేస్తూ అడ్డమైన దందాలు చేసి ప్రజాదారణ కోల్పోయరనీ ఆరోపించారు. 2019లో బిఆర్ఎస్ పార్టీ 100 సీట్లు గెలిస్తే మీరు పోటీ చేసిన నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోమీరు ఎందుకు ఓడిపోయారనీ ప్రశ్నించారు. కన్నతల్లి లాంటి పార్టీని అటు తండ్రిని మానసిక క్షోభకు గురి చేస్తూన్నారనీ మండిపడ్డారు. ఎంపీగా ఓడిపోయి తల్లి దగ్గర వెళ్ళి ఏడిస్తే కెసిఆర్ ఎమ్మెల్సీ ఇచ్చి పార్టీ ఆదరణ చూపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఎమ్మెల్సీ కవిత పూర్తిగా అవగాహన లేదన్నారు.మెదక్ జిల్లాలో కాళేశ్వరం రాకముందు పసుపులేరు హల్దీ వాగు ఎలా ఉండే.ఇప్పుడు ఎలా ఉండి అన్నారు.హల్దీ పరివాహక ప్రాంతం మొత్తం కూడా సస్యశ్యామలమై భూగర్భ జలాలు పెరిగి అద్భుతమైన పంటలు పండుతున్నాయన్నారు. అది మరిచి కాళేశ్వరం మీద అవాక్కులు చవాకులు మాట్లాడతావా అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. హరీష్ రావుకు 400 ఎకరాలు రెడ్డిపల్లి లో ఉందని అసత్యపు, అజ్ఞానపు మాటలు మాట్లాడుతున్నావనీ పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీని, కేసీఆర్‌ను, కేటీఆర్‌ను, హరీష్ రావును విమర్శిస్తే తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కొక తప్పదు అని కవితను హెచ్చరించారు. ఈ సమావేశంలో మెదక్, హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజయ్య గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, భీమరి కిషోర్, వంజరి జయరాజ్ మాయ మల్లేశం,నాయకులు ప్రభు రెడ్డి,జుబెర్ అహ్మద్, శ్రీను నాయక్, రంజిత్, లడ్డు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

**సీఐటీయూ జిల్లా నాయకులు దాసరి ప్రశాంత్**

**నంగునూరు, నవంబర్ 15, (జనం సాక్షి)**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో నేడు జరిగే సీఐటీయూ జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు దాసరి ప్రశాంత్ కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. శనివారం నంగునూరు హమాలీ సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే సంఘం సీఐటీయూ అని అన్నారు.సమస్యల పరిష్కారం కోసం, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసే వరకు, కార్మికులను ఐక్యం చేసి సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ఆదివారం జరిగే సీఐటీయూ సిద్దిపేట జిల్లా నాలుగో మహాసభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, బాల్ రాజు, కనకరాజు ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





## ప్రమాదాలకు నిలయంగా మ్యాన్ హోల్

**- ఆదమరిస్తే ప్రాణాలతో చెలగాటమే**

**- మున్సిపల్ అధికారుల స్పందన కరువు**

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 15 :** ఆ ప్రాంతం ఎప్పుడు వాహనాలు, పాదచారులతో నిత్యం రద్దీగా ఉంటూ ఆదమరిస్తే ప్రాణాలతో చెలగాటమే.. చేర్యాల పట్టణంలోని పోలీసు స్టేషన్ ఎదుట నెహ్రూ బొమ్మ, మెయిన్ రోడ్ పక్కన గడితోట రోడ్డుకు ఓ నల్లా నీటి సరఫరా మ్యాన్ హోల్ నిర్మించారు. ఈ మ్యాన్ హోల్ గడితోట రోడ్డుకు, ప్రయివేటు పాఠశాలలకు వెళ్ళే దారిలో ఉండి దాదాపు 2 సంవత్సరాలుగా ఆసంపూర్తిగా నిర్మాణం చేసి వదిలేశారు. మ్యాన్ హోల్ పెద్దగా ఉంది. ఈ చౌరస్తాలో ట్రాఫిక్ జాం కావటంతో పాటు, ప్రమాదాలు కూడా జరుగుచున్నాయి. పెద్ద ప్రమాదాలు జరుగకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని ప్రజల ఇబ్బందిని తొలగించాలని, ఆసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులను పూర్తి చేయాలని విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, ప్రజలు కోరుతున్నారు.



## మృతురాలు కుటుంబానికి బీఆర్ఎస్వీ నేత పర్వతాలు సాయం

**చేర్యాల నవంబర్ 15 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గర్నపల్లి బాలమణి అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్, నరేష్ రెడ్డి, బాల్ రెడ్డి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి 75 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గర్నపల్లి చంద్రం, రాజబాబు, రవికుమార్, నవీన్ కుమార్, నరేష్ నాయకులు పాల్గొన్నారు.

## వేగం పెంచాలి .. చెల్లింపు జరగాలి

**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**పాపన్నపేట, నవంబర్ 15 (జనంసాక్షి) :** ధాన్యం కొనుగోలులో వేగం పెంచి, అన్నదాతల ఖాతాలో నగదు జమ చెల్లింపు సక్రమంగా జరగాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం పాపన్నపేట మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ సతీష్ కుమార్ తో కలిసి పరిశీలించారు. కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం ఎంత,అందులో ఎంత మేరకు కొనుగోలు చేసారు.ఇంకా తేమ శాతం రావాల్సిన ధాన్యం ఎంత ఉంది,కొనుగోలు పూర్తైన ధాన్యం వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసారా లేదా,కొనుగోలు చేసిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకి తరలిస్తున్నారా లేదా అని నిర్వాహకులకు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాటాడారు. ఈ ఖరీఫ్ సీజన్ కి సంబందించి ధాన్యం డబ్బుల చెల్లింపు సకాలంలో జరగాలని, గత సంవత్సరం ఇదే నెలలో 10,185 మంది రైతుల నుంచి 61,231.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 4.71 కోట్ల రూపాయలను చెల్లించినట్లు వెల్లడించారు. ప్రస్తుత సీజన్ కి ఇప్పటివరకు 27.252 మంది రైతుల నుండి 1.14.077.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.102.84 కోట్లు చెల్లింపు జరిగిందన్నారు. తేమ శాతం సరిచూసి, కొనుగోలుకి సంబందించిన వివరాలు నమోదు చేయాలన్నారు.

## రాజగోపాలపేట పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**నంగునూరు నవంబర్ 15 (జనం సాక్షి)**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పార్చుకొని దాన్ని సాధించడానికి కష్టపడాలని రాజగోపాలపేట పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ వివేక్ అన్నారు. నంగునూర్ మండలం లోని రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో ఫ్రెషర్స్ డే వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కెరీర్ కు సంబంధించి పలు సూచనలు చేసారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ అలుగోజు గోవర్ధన్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సృజన టెక్ ఫెస్ట్ లో మొదటి స్థానం సాధించారని, జిల్లా, రాష్ట్ర స్థాయి అంతర పాలిటెక్నిక్ క్రీడా పోటీలలో పతకాలు సాధించారని అన్నారు. భవిష్యత్ లో విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి పాలిటెక్నిక్ ను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి శ్రీ అభినవ్ మాట్లాడుతూ కొత్తగా కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలను వారికీ భరోసా కల్పిస్తూ ఎలా పరిష్కరించారో వివరించారు. విద్యార్థుల సలహాదారులు శ్రీ పాతూరి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ద్వారా వ్యక్తుల మధ్య సమన్వయాన్ని ఎలా సాధించాలో తెలుస్తుందని, ఇది వారికి నిజ జీవితంలో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగధిపతులు రాజు, షాహెభాజ్, ఏ ఓ రాజేష్, సీనియర్ ఉపన్యాసకులు రామకృష్ణ, జ్యోతి, విజయకుమార్, శ్రీనివాస్, రాజమౌళి, కవిత, వైదేహి, లైబ్రరియన్ మధుబాబు, కమల్ అహ్మద్, దీపిక, నవీన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

